క్లుప్తంగా

సమష్టి కృషితోనే పంచాయతీల అభివృద్ధి


మాట్లాడుతున్న ఎంపీడీఓ కుళ్లాయిస్వామి

కూడేరు: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తేనే పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ఎంపీడీఓ కుళ్లాయి స్వామి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి , పురోగతి, మెరుగుదల అనే అంశాలపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి పక్కా ప్రణాళిక అవసరమన్నారు. పంచాయతీలు పురోగతి సాధించడానికి అందరూ సహకారమందించాలని కోరారు. ప్రజలకు అత్యవసరమయ్యే పనులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి తీర్మానాలు చేయాలని తెలియజేశారు. హౌసింగ్ డీఈ హనుమప్ప, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సురేఖ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌ఎస్‌ఎస్


మాట్లాడుతున్న అర్బన్ సీఐ మహనంది

ఉరవకొండ: ఎన్‌ఎస్‌ఎస్ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుందని ఉరవకొండ అర్బన్ సీఐ మహనంది పేర్కొన్నారు. బుధవారం జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) ఆవిర్భావ దినోత్సవ సభ ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ 1969 సెప్టంబర్ 24న మహాత్మ గాంధీ శత జయంతిని పురస్కరించుకుని ఎన్‌ఎస్‌ఎస్ ప్రారంభించారన్నారు. ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరిన విద్యార్థులకు క్రమశిక్షణగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇందులో చేరిన విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించారన్నారు. విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వెంకటరాముడు, పరమేష్, అధ్యాపకులు అయ్యన్న, రాజేష్, కృష్ణవేణి, సిరాజ్‌ఆలీఖాన్, రాజశేఖర్, సుధాకర్, ఆంజినేయులు, డాక్టర్ రమేష్‌బాబులు పాల్గొన్నారు.

అర్జీలు పెండింగ్‌లో ఉంచొద్దు


అర్జీదారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ వసంతబాబు


గుమ్మఘట్ట: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో పెట్టరాదని ఆర్డీఓ వసంతబాబు తెలిపారు. గుమ్మఘట్ట తహసీల్దార్ కార్యాలయంలో 11 మంది బాధితులు ఇచ్చిన అర్జీలపై పునర్విచారణ చేపట్టారు. అర్జీదారులు ఎందుకు సంతృప్తి కాలేదో వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలియచేశారు. కిందిస్థాయి అధికారులతో పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారులకు తెలియచేయవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజాక్‌వలి, డీటీ విజయలక్ష్మీ, ఆర్ఐ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు విరాళమందిస్తున్న దృశ్యం

కుందుర్పి: మండలంలోని ఎనుములదొడ్డికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బెంగళూరు నాగరాజు బుధవారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్పస్వామి నూతన ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ మేరకు కమిటీ సభ్యులకు మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాజు, ఎనుములదొడ్డి, కుందుర్పి సర్పంచులు విజయ్, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా జయరాములు



గుమ్మఘట్ట: ఎంపీడీఓగా జయరాములు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీఓకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

కళ్యాణదుర్గం రూరల్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ లక్ష్మీప్రసన్న తెలియజేశారు. బుధవారం రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఎర్రంపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

స్వచ్ఛతా హీ సేవ ఎక్కడ..?



మధుటాకీస్ వెనుక ఖాళీ స్థలంలో నివాసాల మధ్య కుంటను తలపిస్తున్న మురుగునీరు, ఏరియా ఆస్పత్రి వెనుక ఖాళీస్థలంలో చెత్త


కొలిమివీధిలోని ప్రధాన మురుగుకాలువలో ప్లాస్టిక్ బాటిళ్లు, వ్యర్థాలు

• రాయదుర్గం.. దుర్గంధం, మురుగుమయం

రాయదుర్గంటౌన్: గ్రామ స్థాయి నుంచి పట్టణం వరకు పరిశుభ్రత కోసం ప్రభుత్వం స్వచ్ఛతా హీ సేవ, స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అయితే రాయదుర్గంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది. పట్టణంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది. పట్టణంలో శివారు కాలనీతోపాటు నడిబొడ్డున గల అనేక వీధుల్లో మురుగునీరు ముందుకు సాగక దుర్గంధం వెదజల్లుతోంది. వర్షాలు పడితే మురుగు కాస్తా గుంతల రోడ్లపై నిలుస్తోంది. వీధుల్లో పిల్ల కాలువల్లో పూడిక పేరుకుపోయి చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. మరికొన్ని కాలనీల్లో డ్రెయినేజీలు లేక మురుగు రోడ్లపై పారుతోంది. మరోవైపు ఖాళీ స్థలాలు మురుగునీరు, దోమలు, పందులకు అడ్డాగా మారాయి. మున్సిపల్ కూరగాయల షాపింగ్ కాంప్లెక్స్‌లో పారిశుధ్యం పరిస్థితి అధ్వానంగా ఉంది. వ్యాపారులు ఎక్కపడితే అక్కడ పారవేస్తున్న వ్యర్థాల్లో పశువులు తిష్టవేసి ఉంటాయి. ఇప్పటికే సీజనల్ వ్యాధులతో ప్రజలు మంచాన పడుతుండగా ప్రభుత్వ ఆస్పత్రితోపాటు ప్రైవేటు క్లీనిక్‌లు జ్వర బాధితులతో నిండాయి. పట్టణంలో 32 వార్డులు ఉండగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉంది. వీరితోపాటు చెత్తసేకరణ, ఇతరాత్ర పారిశుద్ధ పనులకు ఆటోలు, ట్రాక్టర్లు కూడా సరిపడ లేవు. ఈ కారణంగా పట్టణంలో సరైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం నామ్కేవాస్తే స్వచ్ఛతాహీ సేవా నిర్వహించకుండా పారిశుద్ధ్యం మెరుగుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


శ్రీవెంకటేశ్వర కాలనీలోని డ్రెయినేజీలో పందుల స్వైరవిహారం

వజ్రకరూరు: చాబాల గ్రామంలోని వెల్‌నెస్ సెంటర్‌లో బుధవారం స్వస్థ్ నారీ సశక్తి పరి వార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి పద్మా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచు మల్లెల జగదీష్, ఎంపీహెచ్‌ఈఓ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ సరోజమ్మ, అరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బెళుగుప్ప: అంకంపల్లి గ్రామంలో బుధవారం స్వస్థ్ నారీ సశక్తి పరి వార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీరంగాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి రవిశంకర్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ పద్మావతి, పంచాయతీ సెక్రటరీ వెంకటేశులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


డ్రైవర్స్ కాలనీలో డ్రెయినేజీలు లేక రోడ్లపై మురుగు ఇలా...

మోతాదుకు మించి యూరియా వాడొద్దు


మాట్లాడుతున్న జిల్లా రీసోర్స్ సెంటర్ ఏడీఏ పద్మలత

కూడేరు: పంటల సాగులో మోతాదుకు మించి యూరియా వాడొద్దని, తద్వారా భూమిలో సారం తగ్గిపోయి భవిష్యత్‌లో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదముందని జిల్లా రీసోర్స్ సెంటర్ ఏడీఏ పద్మలత హెచ్చరించారు. బుధవారం తిమ్మాపురం, చోళసముద్రం గ్రామాల్లో వ్యవసాయాధికారులు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఏ పద్మలత యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేయించుకొని తద్వారా ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ శుభకర్, ఏఈఓలు దిలీప్ కుమార్, రాఘవేంద్ర, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. పంటకోతపై శిక్షణ కూడేరులోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం రైతు సేవా కేంద్రాల సిబ్బందికి పంట కోత ప్రయోగాలు ఏవిధంగా చేపట్టాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్‌ఓ ఆశా డేటా సేకరణ, పంటల బీమా ప్రయోజనాల మార్గదర్శకాలను వివరించారు.

అంగన్‌వాడీ కార్యకర్త మృతి

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని ఎరడికెర గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం –2లో అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న నింగమ్మ (52) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఐసీడీఎస్ సిబ్బంది రామాంజినమ్మ, తిప్పీరమ్మ, సత్యవతి, సుజాత, అనిత, త్రివేణి తదితరులు నింగమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించారు. తక్షణ సాయంగా బాధిత కుటుంబానికి రూ.15 వేలు అందజేశారు.

సుపరిపాలన పేరుతో మోసం

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామ పంచాయతీలోని కోనాపురంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ –మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరప్ప, ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సుపరిపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో కూటమి నాయకులకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వి.రమేష్‌ను ఎంపిక చేశారు. వివిధ అనుబంధ సంఘాలకు అధ్యక్షులను ఎన్నుకున్నారు. మాజీ ఎంపీపీ మహదేవప్ప, వైస్ ఎంపీపీ వెంకటేష్‌నాయక్, బొమ్మగానిపల్లి సర్పంచ్ ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ సువర్ణమ్మ, తాలుక వాణిజ్య విభాగం అధ్యక్షుడు పాతలింగప్ప, మల్లికార్జున , శీనప్ప , ఆనంద్, లక్ష్మణమూర్తి, ఈరన్న, సతీష్, చన్నమల్ల, శివన్న, క్రిష్ణమూర్తి, సిద్దరామప్ప, నాగన్న, మల్లి, వన్నూర్ స్వామి, విశ్వనాథ్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతునప్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరప్ప

ఘనంగా మారెమ్మ మహా కుంభారాధన


అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

ఉరవకొండ: బూదగవి గ్రామంలో వెలసిన గౌరసంద్ర మారెమ్మ అమ్మవారి మహా కుంభారాధన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాము, ఆలయ అర్చకులు దేవారజ్, గ్రామ పెద్దల అధ్వర్యంలో ఈనెల 21న ప్రారంభమైన అమ్మవారి ఆలయ 56వ వార్షికోత్సవాలు ముగిశాయి. ఉదయం అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ మూర్తిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

ఘనంగా సిడిమానోత్సవం

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లి, గలగల గ్రామాల్లో బుధవారం దుర్గాదేవి సిడిమానోత్సవం వైభవంగా జరిగింది. ఆయా గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిడిమానుకు పూజారిని కట్టి చుట్టూ కలియతిప్పారు. ఉత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల ప్రజలు తరలివచ్చారు.

సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

కళ్యాణదుర్గం: ప్రతి ఒక్కరూ చదువుతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని ఎస్వీజీఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హర్షలత తెలిపారు. స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె. శ్రీధర్ విద్యార్థులకు వక్తృత్వ , వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆర్టీసీ డీఎం వైఖరి సరికాదు

కళ్యాణదుర్గం రూరల్: ఆర్టీసీ డీఎం రామచంద్ర పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నారని, అది సరికాదని ఆర్టీసీ ఉద్యోగులు విమర్శించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో పలువురు ఉద్యోగులు మాట్లాడారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతో డీఎం చర్చించారని, ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను అవమానకరంగా మాట్లాడారన్నారు. అలాగే మరో యూనియన్‌కు వత్తాసుపలుకుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి వచ్చేనెల 4న పెద్ద ఎత్తున ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ఓట్ల దొంగలు గద్దె దిగాలి

రాయదుర్గంటౌన్: 'ఓట్ల దొంగలు గద్దె దిగాలి' అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం కోఆర్డినేటర్ గౌని ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ బీజేపీ ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని ఆరోపించారు.

పీ–4 విధానంపై అవగాహన

బొమ్మనహాళ్: మండలంలో పీ–4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్) విధానం అమలుకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ విజయభాస్కర్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ–4 విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి నివేదికను అందజేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునివేలు, డిప్యూటీ ఎంపీడీఓ దాస్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ పరిశీలన

బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరఘట్ట, లింగదహాళ్, గోనేహాళ్ తదితర గ్రామాల రైతు సేవ కేంద్రాల్లో యూరియా పంపిణీ పారదర్శకంగా జరుగుతోందా లేదా అని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, బొమ్మనహాళ్ ఎస్ఐ నబీరసూల్ పరిశీలించారు. వ్యవసాయాధికారుల సమక్షంలో సీఐ, ఎస్ఐ రైతు సేవా కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఏఓ సాయికుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అందరూ భాగస్వాములు కండి

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో ఈనెల 25న జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించే 'ఏక్ దిన్...ఏక్ సాత్...ఏక్ గంట' లో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పిలుపునిచ్చారు. ఉదయం 7.45 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దు

కూడేరు: కలెక్టరేట్, మండల కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ప్రజలు ఇచ్చే అర్జీల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని తహసీల్దార్ మహబూబ్ బాషా సిబ్బందిని ఆదేశించారు. బుధవారం తహసీల్దార్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఇచ్చిన ఆర్జీలపై ఇంటింటికి వెళ్లి విచారణ చేశారు. నిబంధనల మేరకు పరిష్కరించదగ్గ అర్జీలకు వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఆయన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఓ శుభకర్, ఏఈఓ రాఘవేంద్ర, వీఆర్వో ఎర్రెమ్మ, సర్వేయర్లు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో ఆప్ పోటీ

రాయదుర్గంటౌన్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పోటీ చేయనున్నట్లు జిల్లా కన్వీనర్ వెంకటరమణబాబు తెలిపారు. బుధవారం రాయదుర్గంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయదుర్గం, గుంతకల్లు, అనంతపురం, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ, పంచాయతీల్లో ఆప్ పోటీ చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఆప్ గుంతకల్లు ఇన్‌చార్జ్ మహమ్మద్ గౌస్, రామ్మోహన్, అబ్దుల్లా, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు


మాట్లాడుతున్న తహసీల్దార్ మునివేలు

బొమ్మనహాళ్: రేషన్ డీలర్లు నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మునివేలు హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన స్టోర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. కార్డుదారులకు సరుకులు సక్రమంగా అందేలా చూడాలన్నారు. తూకాలు, కొలతల్లో తేడాలు ఉండరాదన్నారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అక్రమాలపై విచారణ

కళ్యాణదుర్గం రూరల్: ఉపాధి హామీ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగాయన్న గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మండల పరిధిలోని నారాయణపురంలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు బుధవారం పర్యటించారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు పరిశీలించారు. పది సంవత్సరాల మామిడి చెట్లకు ఇప్పుడు బిల్లులు పెట్టినట్లు ఫిర్యాదులు అందాయని, అందుకే విచారణ చేపట్టినట్లు శ్రీనివాసులు తెలిపారు.

అవినీతి పాల్పడితే చర్యలు

ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని పీడీ సలీంబాషా తెలిపారు. బుధవారం కళ్యాణదుర్గం మండలం పరిధిలోని పాలవాయిలో పీడీ సలీంబాషా పర్యటించారు. ఉపాధి పనులను పరిశీలించారు. కూలీల హాజరు పట్టిని పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనుల్లో అధికారులు అవినీతికి పాల్పడితే నేరుగా ఫిర్యాదు చేయొచ్చన్నారు.

జగజ్జననీ.. నమోనమః

సాక్షి బృందం : దసరా శరన్నవరాత్రుల్లో మూడవరోజైన బుధవారం రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో అమ్మ వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వివిధ రూపాల్లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


రాయదుర్గంలో గౌరీదేవిగా దర్శనమిచ్చిన వాసవీమాత


ఉరవకొండ:అన్నపూర్ణేశ్వరీగా జగదీశ్వరీ అమ్మవారు


కళ్యాణదుర్గం: మీనాక్షిదేవి అలంకరణలో చౌడేశ్వరీదేవి


గుమ్మఘట్ట మండలం తాళ్లకెరలో అన్నపూర్ణేశ్వరిగా భద్రకాళి


కుందుర్పి: మీనాక్షిదేవిగా చౌడేశ్వరీ అమ్మవారు


కళ్యాణదుర్గం: బాలా త్రిపుర సుందరిగా వాసవీమాత


కూడేరు మండలం కమ్మూరులో నీలాంబరి దేవిగా..


ఉరవకొండలో అన్నపూర్ణేశ్వరిగా ఉరగాద్రి చౌడేశ్వరీదేవి


బెళుగుప్పలో అన్నపూర్ణేశ్వరిగా కన్యకా పరమేశ్వరి


తగ్గుపర్తిలో అన్నపూర్ణేశ్వరిదేవిగా తగ్గుపర్తమ్మ అమ్మవారు


పెన్నహోబిలం ధాన్యలక్ష్మి అలంకరణలో ఉద్భవ మహాలక్ష్మి దేవి


బొమ్మనహాళ్ మండలం గోవిందవాడలో గంధం అలంకరణ


వజ్రకరూరు: అన్నపూర్ణేశ్వరి దేవిగా దర్శనమిస్తున్న మారెమ్మ


కూడేరులో అన్నపూర్ణ దేవి రూపంలో సుంకులమ్మ